వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

సుమంత్ (పాత చిత్రం)


సందీప్ (పాత చిత్రం)

బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇద్దరు మిత్రులు సొంతూరికి వచ్చారు. ద్విచక్రవాహనంపై సమీపంలోని ఆలయానికి వెళ్లారు. పాత జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం రూపంలో వారిద్దరినీ మృత్యువు కబలించింది. పోలీసుల వివరాల ప్రకారం.. మైదుకూరులోని రాయప్పగారిపల్లెకు చెందిన సుమంత్ (23) బద్వేలు పరిధి పెద్ద అగ్రహారంలోని అమ్మమ్మ ఇంటికి మంగళవారం వచ్చారు. ఇంటి పక్కనున్న స్నేహితుడు సందీప్ (24)తో కలిసి ద్విచక్రవాహనంపై నక్కలగండి సమీపంలోని దప్పిలమ్మ ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా గుండం రాజుపల్లె రోడ్డు మలుపు వద్ద వాహనం అదుపు తప్పడంతో కిందపడ్డారు. ప్రమాదంలో సుమంత్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన సందీప్‌ను కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సందీప్ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సుమంత్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తుండగా సందీప్ నెల్లూరులో తన సోదరుడు వెంకటేష్ నిర్వహించే ఫొటో స్టూడియోలో పని చేసేవారని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

☛ ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పేరమ్మగారిపల్లెకు చెందిన చింతసురేష్ (27) ద్విచక్రవాహనంపై పోరుమామిళ్లకు వెళుతుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఆరు నెలల కిందటే అతడికి వివాహమైందని తెలిపారు.

బావిలో పడి వ్యక్తి...

వెంకటయ్య (పాత చిత్రం)

చాపాడు: చాపాడు మండలం నక్కలదిన్నె బీసీ కాలనీకి చెందిన సంద్ర వెంకటయ్య (39) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బుధవారం సాయంత్రం వెంకటయ్య తన పొలానికి సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు వివరించారు. ఆయనకు భార్య యశోద, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కుందూలో దూకి వృద్ధురాలి బలవన్మరణం

నాగలక్షుమ్మ (పాత చిత్రం)

పెద్దముడియం, న్యూస్‌టుడే : ఆరోగ్యం బాగులేక జీవితంపై విరక్తి చెందిన తిరుపతి నాగలక్షుమ్మ (70) అనే వృద్ధురాలు పెద్దముడియం సమీపంలోని కుందూ నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై సుబ్బారావు వివరాల మేరకు.. పాలూరుకు చెందిన తిరుపతి నాగలక్షుమ్మ గ్రామ సహాయకురాలి (వీఆర్ఏ)గా పని చేసేవారు. కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతుండేవారు. ఈ నెల 13న కర్నూలు జిల్లా ఆదోనిలో ఉండే తన కుమార్తె వద్దకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి కుందూ నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులకు మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత...

లింగాల: మండల పరిధి గుణకనపల్లెకు చెందిన వివాహిత హసీనా (40) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హసీనా కువైట్‌కు వెళ్లి అప్పుల భారంతో స్వగ్రామానికి వచ్చారు. రూ.4 లక్షల మేర అప్పులు పెరిగిపోవడంతో రుణదాతల ఒత్తిడి పెరిగింది. అప్పులు తీర్చే మార్గం లేక ఈ నెల 10న విషద్రావణం తాగి ఆత్మహత్యకు యత్నించారు. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై నాగతులసీప్రసాద్ తెలిపారు.

పోలీసుస్టేషన్‌లో మందుబాబుల వీరంగం

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె పోలీసుస్టేషన్ ఆవరణలో మంగళవారం రాత్రి ఇద్దరు మందుబాబులు వీరంగం సృష్టించారు. స్థానిక వడ్డె వీధికి చెందిన మల్లెబోయిన గౌరీ అనే మహిళ తన భర్త మల్లికార్జున మద్యం మత్తులో దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మల్లికార్జునతో పాటు అతడి బామ్మర్ది శివను విచారణ కోసం పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. తన భార్య ఫిర్యాదు చేస్తే కేసు కడతారా అంటూ మల్లికార్జున కత్తితో పోలీసుల పైకి వెళ్లారు. ఓ కానిస్టేబుల్ కాలర్ పట్టుకున్నాడు. దీంతో కొంతసేపు తోపులాట జరిగింది. తోపులాటలో ఎస్ఐ రంగారావు కిందపడ్డారు. మల్లికార్జునకు అతడి బామ్మర్ది శివ తోడ్పాటునందించి రాద్ధాంతం చేశారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు మల్లికార్జున, శివపై పోలీసులు రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రంగారావు, సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

ఘనంగా అంజన్న గ్రామోత్సవం

ఒంటె వాహనంపై స్వామి

చక్రాయపేట, న్యూస్‌టుడే : గండి క్షేత్రంలో అంజన్న గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు కేసరిస్వామి, రాజారమేష్ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ ఆవరణ నుంచి స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఛైర్మన్ క్రిష్ణతేజ పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
జూబ్లీహిల్స్ శాఖ, ప్లాట్ నం.265జె, కీర్తి మాన్షన్, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. ఫోన్: 040-23546163, సెల్: 9959988563

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి తాకట్టు మరియు చార్జ్ చేయబడినది మరియు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, జూబ్లీహిల్స్ శాఖ-హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకున్నారు. **ఋణగ్రహీత: మెస్సర్స్ క్రిస్టల్ విజన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు: 1. శ్రీ అవ్వ సీతారామారావు, 2. శ్రీ ఉదయ భాస్కర్ రావు ఎ,** ఫ్లాట్ నం.505, గాయత్రి నెస్ట్ అపార్ట్‌మెంట్, 42-47, టెలికం నగర్ కాలనీ, శ్రీ శ్యామ్ నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032. **ప్రత్యామ్నాయ చిరునామా:** ప్లాట్ నం.334, రోడ్ నం.76 ఫేజ్ 3, జూబ్లీహిల్స్-500033 **...ఋణగ్రహీత. 2. శ్రీ అవ్వ సీతారామారావు, తండ్రి అవ్వ వెంకట అప్పారావు,** 8-2-293/82/ఎఫ్/బి/17, ఫిల్మ్ నగర్, రోడ్ నం.7, ఫైర్ స్టేషన్ ప్రక్కన, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, 500033 **...డైరెక్టర్/హామీదారు. 3. శ్రీ డి.యోగాంజుల రెడ్డి, తండ్రి నాగ సుబ్బారెడ్డి,** రాచవారిపల్లె గ్రామం, రామాపురం మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్, 516175. **...హామీదారు/తనఖాదారు** నుండి ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి తేదీ: **31.12.2024** నాటికి **రూ.3,09,52,281.17 పైసలు** (మూడు కోట్ల తొమ్మిది లక్షల యాభై రెండు వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఖర్చులు, మొదలైనవి రికవరీ కొరకు **25-02-2025న "ఎలా ఎక్కడ ఉన్నది అలాగే", "ఏది ఉంటే అది అలాగే", "ఏది ఉన్నా సరే"** ప్రతిపాదికన సెక్యూర్డ్ క్రెడిటార్ విక్రయిస్తారు.

రిజర్వు ధర	ధరావతు (రిజర్వు ధరలో 10%)	బిడ్ మొత్తం పెంపుదల
రూ.6,20,00,000/-	రూ.62,00,000/-	రూ.1,00,000/-

స్థిరాస్తి వివరణ

కడప జిల్లా, కడప రూరల్ సబ్-డివిజన్, పబ్బాపురం గ్రామపంచాయతీ, చింతకొమ్మ దిన్నె మండలంలోని రెవిన్యూ సర్వే నం.లు 21/3, 33, 55/3, 55/4, 161/2,163, 55/2 మరియు కడప సబ్-రిజిస్ట్రార్, కడప రూరల్ పరిధులలో గల సర్వే నం.లు 36/1 మరియు 36/2లలోని విస్తీర్ణం ఎ. 10.28 సెంట్లు లేదా 4.163 హెక్టార్లు గల వ్యవసాయేతర భూమి/ఖాళీ సైటు కలిగిన యావదాస్తి మరియు దాని **సరిహద్దులు: ఉత్తరం:** ఎం.సుబ్బారెడ్డి, కృష్ణమూర్తి & ఇతరులకు చెందిన సైటు, **దక్షిణం:** బి.పుల్లయ్యచేత విక్రయించిన సైటు, **తూర్పు:** వంక, **పశ్చిమం:** 40 లింకుల వెడల్పు బండి రాస్తా & కాలువ.

అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతుల కొరకు మా బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ **www.kvb.co.in/Property** Under Auction కు అనుసంధానము చేస్తూ రిఫర్ చేయదమైనది మరియు వెబ్ పోర్టల్ **https://bankauctions.in** యొక్క సర్వీస్ ప్రొవైడర్ **M/s. 4Closure (BankAuctions.in)**, హైదరాబాద్. సంప్రదించవలసిన వ్యక్తులు: శ్రీ జయప్రకాష్, నం.**8142000064, prakash@bankauctions.in**, ల్యాండ్‌లైన్: **040-23736405**, మొబైల్: **8142000062/66** & ఇ-మెయిల్ ఐడి: **info@bankauctions.in**

SARFAESI యాక్ట్ 2002లోని రూల్ 8(6) అనుబంధం క్రింద 30 రోజుల చట్టబద్ధ నోటీసు

ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది, ఇ-వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసిందిగా ఈ నోటీసు ద్వారా ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును/ అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.

తేది: 16-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఒంగోలు గిత్త... పోటీల్లో సత్తా

బరిలోకి దిగితే విజయం ఖాయం ● దశాబ్దాలుగా పోషిస్తున్న పలు కుటుంబాలు

న్యూస్‌టుడే, చాపాడు

సంక్రాంతి పండగ అంటేనే రైతుల పండగ... అందులోనూ వ్యవసాయంలో కీలకమైన పశువులను పూజించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో సాగుకు వినియోగించే ఎడ్లతో పాటు బండలాగుడు పోటీలకు వినియోగించే మేలుజాతి ఎడ్లను పెంచడం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ పోటీలు జరిగినా ఎడ్లతో వెళ్లి విజయాలు సాధిస్తున్నారు ఇక్కడి రైతులు. బండ లాగేందుకు ఎక్కువగా ఒంగోలు జాతి ఎడ్లను పెంచుతారు. కొన్ని ఎడ్లు 60 సెంటీమీటర్లకు పైగా ఎత్తు కలిగి ఉంటాయి. పోషణ, రవాణా ఖర్చు భారమైనా మక్కువతో వదలకుండా వీటిని పోషిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. జిల్లా నుంచి సత్తా చాటుతున్న అలాంటి ఎడ్ల వివరాలివి.

ప్రత్యేక షెడ్డులో వలను ఏర్పాటు చేసి పెంచుతున్న ఎడ్లు

200కు పైగా పందేల్లో పాల్గొన్నాం

రెండు జతల ఎడ్లు పెంచుతున్నాను. ఇప్పటివరకు 200కు పైగా పోటీల్లో పాల్గొన్నాం. అందులో 130 ప్రథమ బహుమతులు సాధించాం. వెదురూరులో నాలుగేళ్ల కిందట ప్రథమ బహుమతి కింద రూ.లక్ష గెలుచుకున్నాం. సోమవారం భోగి పండుగ రోజున బాపట్ల జిల్లా అన్నంబొట్లపాళెంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి రూ.లక్ష, మరోజత ఎడ్లు మూడో బహుమతి రూ.60 వేలు గెలుచుకున్నాం. రాష్ట్రంలో ఎక్కడ పోటీలు జరిగినా ఆహ్వానాన్ని అందుకుని వెళ్తుంటాం. ఎడ్లతో ఉన్న అనుబంధం వర్ణనాతీతం. **- కె.రాంభూపాల్‌రెడ్డి, గుమాన్‌పర్‌దిన్నె**

మూడు జతల ఎడ్లు పెంచుతున్నా

పూర్వం నుంచి ఎడ్లను పెంచడం ఆనవాయితీగా వస్తోంది. మా నాన్న రామకృష్ణారెడ్డి నుంచి ఎడ్ల పెంపకంపై ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం మూడు జతల ఎడ్లు పెంచుతుండగా ఒక్కో జతకు నెలకు రూ.60 వేలు పోషణ ఖర్చు వస్తుంది. ఎడ్లు అనారోగ్యం బారినపడితే చికిత్సకు అదనంగా వెచ్చించాల్సి వస్తుంది. ఇప్పటికి మూడు సార్లు ప్రథమ బహుమతిగా రూ.లక్ష చొప్పున అందుకున్నాం. **- మార్తల చంద్రఓబుళరెడ్డి, చౌటపల్లె సర్పంచి, ప్రొద్దుటూరు**

రామయ్యను దర్శించుకున్న కలెక్టర్


ఒంటిమిట్ట రామాలయంలో జరుగుతున్న జీర్ణోద్ధరణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని సంక్రాంతి పురస్కరించుకొని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. రాములోరి సన్నిధికి విచ్చేసిన కలెక్టర్‌కు తితిదే యంత్రాంగం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం బాలాలయం మండపంలో కొలువైన బాల సీతారామలక్ష్మణమూర్తులను దర్శించుకున్నారు. రామయ్య క్షేత్రం చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించారు. ఆలయంలో జరుగుతున్న జీర్ణోద్ధరణ పనులపై కలెక్టర్ ఆరా తీశారు. శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామయ్య క్షేత్రంలో అబ్బురపరిచే శిల్ప సంపదను పరిశీలించారు. ఉప తహసీల్దారు స్వరూప్, ఆర్.ఐ.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిద్దవటం కోట సందర్శన: సిద్దవటం: సిద్దవటంలోని చారిత్రక మట్లిరాజుల కోటను మంగళవారం జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్, తన కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. కోటలోని మొదటి మండపం, బురుజులు, ఢంకానగర్, పార్కు, రెండో మండపం, శిలాశాసనం, భారీ నంది, కామాక్షిగుడి, బయల్పడిన శివలింగం, బిస్మిల్లా షావలి దర్గా, రాణిమహల్, మరికొన్ని పురాతన కట్టడాలను తిలకించారు. కోట చరిత్రను పురావస్తుశాఖ విశ్రాంత ఉద్యోగి నరసింహులు కలెక్టరుకు వివరించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

రామయ్య సేవలో మత్స్యశాఖ కమిషనర్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని మత్స్యశాఖ కమిషనర్ డోలా శంకర్ కుటుంబసమేతంగా బుధవారం సందర్శించారు. బాలాలయంలో కొలువైన బాల సీతా రామలక్ష్మణమూర్తులను దర్శించి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో కమిషనర్‌ను అర్చకులు సత్కరించారు. రాములోరి క్షేత్రం చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని వివరించారు.

కసాయి తల్లిదండ్రులు

● చెడు ప్రచారం చేస్తున్నాడని ఉరి వేసి హత్య
● కువైట్ నుంచి వచ్చి... కొడుకును హతమార్చి

చరణ్ కుమార్‌రాజు (పాత చిత్రం)

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కంటికిరెప్పలా కన్నబిడ్డలను కాపాడుకోవాల్సిన తల్లిదండ్రులే కసాయిలుగా మారారు. కన్నకొడుకునే ఉరేసి అంతమొందించారు. ఈ సంఘటన రాజంపేట మండలం పోలిలో మంగళవారం చోటు చేసుకుంది. మన్నూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ అలీ వివరాలు వెల్లడించారు. పోలి గ్రామానికి చెందిన గౌనిపురి లక్ష్మీనరసరాజు, లలితమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. లక్ష్మీనరసరాజు జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లారు. పెద్ద కుమారుడు చరణ్‌కుమార్ రాజు (19) రాజంపేటలోని ఓ ద్విచక్ర వాహన షోరూంలో పని చేస్తున్నాడు. కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. తల్లితో తరచూ గొడవ పడుతుండేవాడు. ఇటీవల ఆమె వివాహేతర సంబంధం నడుపుతోందని మద్యం తాగి గ్రామస్థులకు చెబుతుండటంతో అవమానంగా భావించిన ఆమె తన భర్తకు ఫోన్ చేసి విషయం చెప్పింది. ఈ నెల 12వ తేదీ ఆదివారం లక్ష్మీనరసరాజు కువైట్ నుంచి వచ్చాడు. తల్లిదండ్రులిద్దరూ కుమారుడికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా అతను వినిపించుకోలేదు. చరణ్‌కుమార్‌రాజు సోమవారం అర్ధరాత్రి పూటుగా మద్యం తాగి ఇంటికొచ్చి తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగాడు. దీంతో కుమారుడిని చంపేస్తేనే తమ పరువు పోకుండా ఉంటుందని భావించారు. తల్లి లలితమ్మ చరణ్‌కుమార్‌రాజు కాళ్లను కండువా (టవల్) తో కట్టేసి పట్టుకోగా తండ్రి లక్ష్మీనరసరాజు మరో టవల్‌తో గొంతుకు బిగించి ఊపిరాడకుండా చేయడంతో మృతి చెందాడు. తమ కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడని స్థానికులకు తెలిపారు. మంగళవారం ఉదయం సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా తామే హత్య చేసినట్లు ఒప్పుకొన్నారని సీఐ తెలిపారు. బుధవారం పోలి చెరువు కట్ట వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండు విధించారన్నారు. రాజంపేట మండలం హెచ్‌చెర్లోపల్లికి చెందిన చరణ్‌కుమార్ తాత వెంకటనరసరాజు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేశామన్నారు.

ఉర్దూ పీపీ తరగతులు ప్రారంభించాలి

మాట్లాడుతున్న రూట రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్‌ఇక్బాల్, పక్కన నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ఉర్దూ మీడియం, ఉర్దూ సెక్షన్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీపీ 1, పీపీ 2 తరగతులు ప్రారంభించాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్‌ఇక్బాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సాలెనాగయ్య నగరపాలక ఉర్దూ పాఠశాలలో బుధవారం రూట జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్‌ఇక్బాల్ మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 30 మంది విద్యార్థులు ఉన్నవాటిని ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. మైనర్, మీడియం, ఫౌండేషన్, బేసిక్ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:15 గా ఉంచాలని, 45 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలగా మార్చాలని కోరారు. రూట వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ హిదయతుల్లా మాట్లాడుతూ ఉర్దూ కాంప్లెక్స్‌లను యథావిధిగా పాత స్కూల్ కాంప్లెక్స్‌లోనే నిర్వహించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శి జుబేర్‌అహ్మద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్తార్‌ఫైజీ, షాహిదుల్లా, హాజీ అబ్దుల్‌హకీంసాహెబ్, అఫ్జల్‌బాషా, మస్తాన్‌వలి, బేపారీఫక్రుద్దీన్, ముహమ్మద్ అయ్యూబ్, మఖ్బూల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

క్షేమంగా బయటపడిన యువకులు

నీటిలో చిక్కుకుని బయటపడిన యువకులు

కొండాపురం, న్యూస్‌టుడే : యువకులు సరదాతో తెప్పపై వెళుతూ గండికోట వెనుక జలాల్లో చిక్కుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ వివరాల మేరకు.. ముద్దనూరుకు చెందిన అల్తాఫ్, కౌశిక్, గురివిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పవన్ స్నేహితులు. వీరంతా బుధవారం గండికోట జలాశయం వద్దకు వచ్చారు. అక్కడ విందు ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆర్‌బ్ల్యూఎస్ పంప్‌హౌస్ సమీపంలో తెప్పపై గండికోట వెనుక జలాల్లో సరదాగా ఫొటోలు దిగే ప్రయత్నం చేశారు. తెప్ప నడపడం తెలియకపోవడంతో గాలి ఎక్కువగా ఉండటంతో నీటి ప్రవాహంలో రేగడిపల్లె సమీపం వరకు చేరి ముళ్లపొదల్లో చిక్కుకుపోయారు. దీంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు నీటిలో చిక్కుకున్న వారితో మాట్లాడారు. చీకటి పడటంతో తగిన సూచనలు ఇస్తూ ఒడ్డుకు చేరేలా చొరవతీసుకుని వారి ప్రాణాలు కాపాడారు. జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఘటనా స్థలం వద్దకు చేరుకుని పర్యవేక్షించారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. యువకులు ప్రాణాలతో బయటపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, విప్ మాధవి, జిల్లా తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కడప మరియాపురంలో తెదేపా నాయకులు చిట్టా శివారెడ్డి, రెడ్డి హుస్సేన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే, విప్ మాధవి, జిల్లా తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. వీటిని తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కేరింతలు, ఈలలతో మైదానం హోరెత్తింది. పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు.

చాపాడు: సంక్రాంతి సందర్భంగా నరహరిపురంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రొద్దుటూరు మండలం చౌటపల్లెకు చెందిన మార్తల చంద్రఓబుళరెడ్డి ఎడ్లు ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలవగా కుర్ర వెంకటేష్‌యాదవ్ ఎడ్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా సిరివెల్ల మండలం గంపరమానుదిన్నెకు చెందిన రాంభూపాల్‌రెడ్డి ఎడ్లు నాలుగో స్థానం సాధించాయి. కమలాపురానికి చెందిన కుమారి ఎడ్లు అయిదో స్థానంలో నిలిచాయి.

★ వెదురూరులో నిర్వహించిన బండలాగుడు పోటీల్లో నంద్యాల జిల్లా సిరివెల్ల మండలం గుంపరమానుదిన్నెకు చెందిన రాంభూపాల్‌రెడ్డి ఎడ్లు ప్రథమ బహుమతి సాధించాయి. ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీకి చెందిన గురివిరెడ్డి ఎడ్లు రెండో స్థానంలో, ప్రొద్దుటూరు మండలం కల్లూరుకు చెందిన శివకృష్ణయాదవ్ ఎడ్లు మూడో స్థానంలో, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం బోడిచర్లకు చెందిన నక్షత్రరెడ్డి ఎడ్లు నాలుగో స్థానంలో, వేముల మండలం రంగోరిపల్లెకు చెందిన మహిధర్‌రెడ్డి ఎడ్లు అయిదో స్థానంలో నిలిచాయి. రెండు గ్రామాల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు రూ.1,00,116, రూ.70,118, రూ.40,116, రూ.20,116, రూ.10,116 చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

వెదురూరులో బండలాగుతున్న ఎడ్లు

జోరుగా కోడి పందేలు

లింగాల, పులివెందుల : కోళ్ల కత్తులు దుశాయి. రూ.లక్షలు చేతులు మారాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నియోజకవర్గంలో జోరుగా కోడి పందేలు నిర్వహించారు. నాయకులు బరులు ఏర్పాటు చేసి జోరుగా పందేలు నిర్వహించారు, చెరువుకోంపల్లె, సిద్దారెడ్డిపల్లె, గిడ్డంగివారిపల్లె, మురారిచింతల, దొండ్లవాగు, పులివెందుల, నల్లపురెడ్డిపల్లె, యర్రబల్లె కొత్తపల్లె, వేముల, రామిరెడ్డిపల్లె, అలవలపాడు, తువ్వపల్లె గ్రామాల్లో కోడిపందేలు సాగాయి. రూ.5 వేల నుంచి రూ.లక్ష వరకు పందెం నిర్వహించారు. ఇతర జిల్లాల నుంచి తరలివచ్చి పందెంలో పాల్గొన్నారు.

ముగ్గురాయికి రక్షణ కల్పించాలని వినతి

వేముల, న్యూస్‌టుడే : వేముల సమీపంలోని టిఫెన్ బ్రైరెటీస్ కంపెనీకి చెందిన రూ. కోట్ల విలువైన ముగ్గురాయిని మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు లూటీ చేశారని కంపెనీ ప్రతినిధి లింగాల రామలింగారెడ్డి తెలిపారు. వేల్పులలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టిప్పర్లు, యంత్రం సాయంతో ముగ్గురాయిని కడపకు తరలించారన్నారు. కొంత ముగ్గు రాయిని సమీపంలోని తోటలో నిల్వ చేశారని తెలిపారు. ముగ్గురాయికి భద్రత కల్పించాలని ఈ నెల 13న పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.

అద్దెల భారం... తూకాల్లో మోసం

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ, ఎర్రగుంట్ల, బి.కొత్తకోట, ములకలచెరువు

పోరుమామిళ్లలో నెలకు రూ.19 వేల చొప్పున అద్దె చెల్లిస్తున్న ప్రైవేటు గోదాములు

గత వైకాపా సర్కారు నిర్లక్ష్యం
ప్రైవేటు గోదాముల్లోనే బియ్యం నిల్వ
మూలకు చేరిన తూనిక యంత్రాలు

వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల పరిధిలో సొంత గోదాములు లేని మండల స్థాయి నిల్వ (ఎంఎల్ఎస్) పాయింట్ల కోసం గత వైకాపా ప్రభుత్వం హయాంలో శాశ్వత కట్టడాలను చేపట్టకపోవడంతో పౌరసరఫరాలశాఖకు అద్దెలు గుదిబండలా తయారయ్యాయి. అద్దె చెల్లింపులు ఆర్థిక భారంగా మారింది. రెవెన్యూ స్థలాల కేటాయింపుతో పాటు నాబార్డు నిధుల భాగస్వామ్యంతో కొత్తగా గోదాములను నిర్మించలేదు. రెవెన్యూ, పౌరసరఫరాలు, గిడ్డంగులశాఖ మధ్య సమన్వయంతో రేషన్ సరకుల నిల్వ కోసం ప్రైవేటు భవనాలకు ఏడాదిలో రూ.లక్షల చొప్పున అద్దె ప్రాతిపదికన చెల్లిస్తున్న ప్రజాధనం నిరుపయోగవుతోంది. ఇరుకైన పాత గోదాముల్లో అసౌకర్యాలు, ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిలు లేక రేషన్ బియ్యం తుకాల్లో తేడాలు, తదితర సమస్యలతో ప్రజా పంపిణీ వ్యవస్థకు బాలారిష్టాలు ఎదురవుతున్నాయి. గత తెదేపా ప్రభుత్వంలో రూ.34 లక్షలతో 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అదనంగా బొల్లవరంలో, రూ.60 లక్షలతో ముద్దనూరులో ఎంఎల్ఎస్ పాయింట్ల కోసం గోదాములను నిర్మించారు.

అద్దెల భారం

★ వైఎస్సార్ జిల్లాలో మొత్తం 13 ఎంఎల్ఎస్ కేంద్రాలకు అయిదు చోట్ల మాత్రమే పాత గోదాములున్నాయి. దీంతో ఎనిమిది చోట్ల ప్రైవేటు భవనాలకు చెల్లిస్తున్న అద్దెలతో ఏకంగా సొంత గోదాములను నిర్మించుకునే సౌలభ్యం ఉండేది. బొల్లవరం (ప్రొద్దుటూరు), పులివెందుల, జమ్మలమడుగు, ముద్దనూరు, వేంపల్లె, మైదుకూరు, ఒంటిమిట్ట, చెన్నూరులో సొంత భవనాలు ఉన్నాయి. కడపలో శిథిలావస్థకు చేరిన పాత గోదాం నిరుపయోగంగా ఉంది.

★ కడప, కమలాపురం, బద్వేలు, ఎర్రగుంట్ల పరిధిలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఆధీనంలోని అద్దె గోదాముల్లో రేషన్ సరకులను నిల్వ చేస్తున్నారు. పోరుమామిళ్లలో రెండు ప్రైవేటు గోదాములకు నెలకు రూ.19 వేలు చొప్పున బాడుగ చెల్లిస్తున్నారు. గత వైకాపా హయాంలో ఒక్క చోట కూడా కొత్తగా గోదాములను ఏర్పాటు చేయలేదు.

★ అన్నమయ్య జిల్లా పరిధిలోని తంబళ్లపల్లె ఎంఎల్ఎస్ పాయింట్లో గతంలో అనేక అక్రమాలు జరిగాయి. మదనపల్లెలోనూ ఇదే పరిస్థితి. రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, చిన్నమండెం, సిద్దవటంలో ఎంఎల్ఎస్ పాయింట్లున్నాయి. జిల్లాల విభజన నేపథ్యంలో ఒంటిమిట్ట ఎంఎల్ఎస్‌లోకి సిద్ధవటం, అట్లూరు మండలాన్ని బద్వేలులోకి విలీనం చేశారు.

నిరుపయోగంగా వే బ్రిడ్జిలు

పులివెందుల, చెన్నూరులో సొంత గోదాముల వద్ద రూ.లక్షల వ్యయంతో ఏర్పాటైన వేబ్రిడ్జిలు నిరుపయోగంలో ఉండగా జమ్మలమడుగులో అలంకారప్రాయంగా మారింది. అద్దె గోదాములతో పాటు బొల్లవరం, ముద్దనూరు, వేంపల్లె, మైదుకూరులోని ఎంఎల్ఎస్ కేంద్రాల్లో వేబ్రిడ్జిలు లేవు.

★ జిల్లా కేంద్రంలోని స్టేజ్-1 ద్వారా వాహనాల్లో సరఫరా చేసే చౌక బియ్యం బస్తాలను స్టేజ్-2 పరిధిలోని ఎంఎల్ఎస్ కేంద్రాలకు తరలిస్తారు. పౌరసరఫరాశాఖ మాయాజాలంతో 50 కిలోల బియ్యం బస్తాలకు 2 నుంచి 4 కిలోల చొప్పున తూకాల్లో తేడాలు వస్తున్నాయని ఎక్కువ మంది డీలర్లు వాపోతున్నారు. ఈ విధంగా వ్యత్యాసం ఎందుకు వస్తున్నదని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజరును చరవాణిలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రశ్నించినా కోతల్లో మార్పు రాలేదు. ఇరుజిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.

ప్రతిపాదనలు పంపాం

13 చోట్ల ఎంఎల్ఎస్ కేంద్రాలు వద్ద 50 మెట్రిక్ టన్నుల బరువు సామర్థ్యంతో వేబ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలను జాయింట్ కలెక్టరుకు పంపాం. ఆమోదం రాగానే వీటిని ఏర్పాటు చేస్తాం. సొంత గోదాములు లేని చోట్ల అద్దె ప్రాతిపాదికన వినియోగిస్తున్నాం. ఎలక్ట్రానిక్ కాటాలను వినియోగించి తూకాల్లో తేడాలు లేకుండా రేషన్ బియ్యం బస్తాలను చౌకదుకాణాలకు తరలించేలా పర్యవేక్షిస్తాం.

- అర్జునరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ, మేనేజరు

EENADU Classifieds

REAL ESTATE | **JOBS**

LEASE/ RENT

కడప టౌన్, బిల్టప్ దగ్గర, పులివెందుల రోడ్డులో రియాజ్ హాల్ ప్రక్కన 20 సెంట్ల ఖాళీ స్థలము కమర్షియల్ అవసరాలకు Lease కు ఇవ్వబడును. Cont: 9492410402.

TO LET

COMMERCIAL

కడప టౌన్, పాతమున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న 3 అంతస్తుల భవనం (రూములతో కలిపి) హాస్పిటల్స్ కు మరియు ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. Cont: 9492410402.

ప్రొద్దుటూరు HGN ఏజెన్సీలో జాబ్ కొరకు అవుట్‌డోర్/షాప్ సేల్స్‌మెన్స్, అకౌంటెంట్, ఆఫీసు బాయ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cell : 9515089758

YSR **జిల్లా** కార్పొరేట్ ఆఫీస్‌లో Work from Home టెలికాలర్స్-10, కలెక్షన్-5, అకౌంటెంట్-5, రిసెప్షనిస్ట్-4, క్యాషియర్స్-2, కం॥ ఆపరేటర్స్-3 కావలెను. కడప, 7842567719.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.